ప్రాంతీయ వార్తావిభాగం

నేషనల్ వార్తలు

తేదీ 20.05.2024 సమయం 19.05

ముఖ్యాంశాలు

1. ఐదవ విడత లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని పలు 49 పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఈరోజు ఎన్నికలు జరిగాయి
2. 2024 ఆర్థిక సంవత్సరంలో మొదటిసారిగా బ్యాంకింగ్ రంగంలో నికరలాభం 3 కోట్లు దాటింది.
3. చత్తీస్గడ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో 14 మంది మహిళలతో సహా మొత్తం 15 మంది మరణించారు
4. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రయీసీ మరణించడంతో, ఇరాన్ అత్యున్నత నాయకుడు అయతొల్లా అలీ ఖమేనై - ఉపాధ్యక్షుడు - మొహమ్మద్ మొఖ్బేర్ ను - ఆపద్ధర్మ అధ్యక్షుడిగా నియమించారు

5 ఫేజ్

ఐదవ విడత లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 42 పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఈరోజు ఎన్నికలు జరిగాయి ఈ నియోజకవర్గాల్లో ఉత్తర ప్రదేశ్ నుంచి 14 సీట్లు, మహరాష్ట్రలో 13 సీట్లు, పశ్చిమ బెంగాల్ లో 7, ఒడిషా బీహార్ లలో ఐదేసి, జార్ఖండ్ లో 3, కేంద్రపాలిత ప్రాంతాలు జమ్ము, కశ్మీర్ , లదాక్ లలో ఒకటి చొప్పున స్థానాలున్నాయి. కాగా.. ఒడిషా శాసనసభ రెండవ విడతలో 35 స్థానాలకు కూడా ఈరోజు ఎన్నికలు జరిగాయి. అలాగే జార్ఖండ్ లోని గండే శాసనసభా స్థానానికి, ఉత్తర ప్రదేశ్ లోని లక్నో తూర్పు స్థానానికి కూడా ఉపఎన్నికలు జరిగాయి. ఈ ఐదవ దశ లోక్ సభ ఎన్నికల్లో ఆరువందల తొంబై ఐదు మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. దీనిలో బిజెపి నాయకులు కేంద్రమంత్రులు – రాజ్ నాథ్ సింగ్, పీయూష్ గోయల్, స్మృతి ఇరానీ, కాంగ్రెస్ నాయకులు – రాహుల్ గాంధీ, ఎల్ కె శర్మ, నేషనల్ కాన్ఫరెన్స్ కి చెందిన, ఒమర్ అబ్దుల్లా ఎల్ జె పి రాంవిలాస్ వర్గానికి చెందిన చిరాగ్ పాశ్వాన్ ల రాజకీయ భవితవ్యం ఈ ఎన్నికల్లో తేలనుంది.

పిఎమ్ సెట్ ప్రాఫిట్

2024 ఆర్థిక సంవత్సరంలో మొదటి సారిగా బ్యాంకింగ్ రంగంలో నికరలాభం 3 లక్షల కోట్లు దాటింది. దీంతో ఈ పరిణామాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు. దీంతో ప్రభుత్వ ప్రైవేటు రంగ బ్యాంకుల నికర లాభం 39 శాతానికి పెరిగింది. ఇది 2023 ఆర్థిక సంవత్సరాలో 2.2 లక్షల కోట్లు కాగా ఈ సంవత్సరం 3.1 లశ్రల కోట్లకు పెరిగింది.

ప్రభుత్వ రంగ బ్యాంకులు 1.4 లక్షల కోట్ల  నికర లాభం గడించగా ది గత సంవత్సరంలో పోలిస్తే 34 శాతం పెరిగింది. ప్రైవేటు రంగ బ్యాంకుల నికర లాభం 42 శాతం పెరగగా ఇదిగత సంవత్సరంతో పోలిస్తే 1.2 లశ్రల కోట్లతో పోలిస్తే దాదాపు 1.7 లక్షల కోట్లకు పెరిగింది.

స్టేట్స్ ఓటర్ టర్నవుట్

ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 49 పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఈరోజు జరిగిన ఎన్నికల్లో సాయంత్రం 5 గంటలవరకల్లా సుమారు 57 శాతం పోలింగ్ నమోదైంది. వీటిలో పశ్చిమబెంగాల్ లో 73 శాతం, లద్దాక్ లో 67 శాతానికి పైగా, జార్ఖండ్ లో సుమార్ 62 శాతం, ఒడిశాలో దాదాపు 61 శాతం, ఉత్తర్ ప్రదేశ్ లో 56 శాతం, జమ్ము కశ్మీర్ లో 54 శాతం, బీహార్ లో 52 శాతానికి పైగా, మహారాష్ట్రలో సుమా ఎన్ వి ఎస్ ప్రభాకర్

తెలంగాణలో రేవంత్ రెడ్డి  ప్రభుత్వం అధికారం చేపట్టి  ఆరు నెలలు తిరగకముందే 12,905 కోట్ల రూపాయల అప్పు కొత్తగా చేసిందని .FRBM పరిమితి గరిష్ట స్థాయికి చేరుకుందని బిజెపి రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అన్నారు. ఈరోజు ఆయన ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. తెలంగాణలో బిజెపికి 10 స్థానాలు దక్కుతాయని ఆయన నిర్మలకు తెలిపారు.

పి.ఎన్

Telangana Cabinet

తెలంగాణ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన  సచివాలయంలో రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరుగుతోంది. అత్యవసర అంశాలపైనే చర్చించాలన్న షరతు విధిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం మంత్రిమండలి సమావేశానికి అనుమతి ఇచ్చిన నేపద్యంలో  మంత్రి మండలి పలు అంశాలను చర్చిస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు, కొత్త విద్యా సంవత్సరం,ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక, రైతురుణమాఫి తదితర అంశాలపై సమావేశంలో చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది.

ఛత్తీస్ ఘుడ్ ప్రమాదం ..

చత్తీస్గడ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో 14 మంది మహిళలతో సహా మొత్తం 15 మంది మరణించారు. ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని కబీర్ ధామ్  జిల్లా,  కుక్ దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బహపాని గ్రామం  సమీపంలో  వీరు ప్రయాణిస్తున్న వాహనం అదుపు తప్పి లోతైన గుంతలో పడింది. అడవి నుంచి తునికి ఆకులు కోసుకొని వస్తున్న 25 మంది ఈ వాహనంలో ఉన్నారు గాయపడిన ఎనిమిది మందిని ఆసుపత్రికి తరలించారు.

ఒక హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్  అధ్యక్షుడు
ఇబ్రహీం రయీసీ మరణించడంతో,  ఇరాన్ అత్యున్నత నాయకుడు అయతొల్లా అలీ ఖమేనై -  ఉపాధ్యక్షుడు - మొహమ్మద్ మొఖ్బేర్ ను -  ఆపద్ధర్మ అధ్యక్షుడిగా నియమించారు. అలీ ఖమేనై  ఐదు రోజుల పాటు జాతీయ సంతాప దినాలుగా కూడా  ప్రకటించారు  ప్రోటోకాల్ ప్రకారం మొఖ్బేర్ - ఆపద్ధర్మ అధ్యక్షుడు అవటం ఊహించినదే. 2021 లో ఇబ్రహీం రయీసీ అధ్యక్ష పదవికి ఎంపికయ్యారు . ఇప్పుడు అధ్యక్ష స్థానానికి 50 రోజుల లోపల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది.  అధ్యక్షుడు, కొంతమంది ఉన్నతాధికారులను తీసుకెళ్తున్న హెలికాప్టర్ కొండప్రాంతంలో – దట్టమైన  పొగమంచు కారణంగా ప్రమాదానికి గురైంది.

ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, పిఎం – ఛత్తీస్ ఘడ్ రోడ్ ప్రమాదం

ఛత్తీస్ ఘఢ్ లో కబీర్ దాం జిల్లాలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో పలువురు మరణించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మృతుల కుటుంబాలకు తన సానుభూతిని సామాజిక మాధ్యమాల ద్వారా తెలిపారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని జగదీప్

గుజరాత్

అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభాయి పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద నలుగురు ఉగ్రవాదులను గుజరాత్  ఉగ్రవాద వ్యతిరేక చర్యల దళం - ATS అరెస్టు చేసింది.   Islamic State కు చెందినఈ నలుగురు ఉగ్రవాదులు శ్రీలంకలో నివసిస్తున్నారని స్థానిక అధికార వర్గాలు తెలిపాయి.  ఈ ఉగ్రవాదులు శ్రీలంక నుంచి చెన్నై మీదుగా అహ్మదాబాద్ కు చేరుకున్నారు. వీరు అహ్మదాబాద్ కు వచ్చిన కారణాలను గుజరాత్  ATS విచారిస్తోంది.

కేరళ రైన్స్

కేరళలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పాతాలమిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఇడుక్కి జిల్లాల్లో భారత వాతావరణ శాఖ ఈరోజు రెడ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాల కారణంగా తిరువనంతపురం, కొల్లం, ఎర్నాకులం జిల్లాల్ ఆరెంజ్ హెచ్చరిక

జారీ చేయగా ఇతర జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 23 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది.

ధండర్ స్ట్రామ్

తెలంగాణలో రాగల 48 గంటల్లో అక్కడక్కడా ఉరుములు , మెరుపులు పెనుగాలులతో కూడిన వర్షం కురిసేఅవకాశంఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో వచ్చే వారం రోజులపాటు పలు చోట్ల  తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా జల్లులు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గత 24 గంటల్లో కొన్నిచోట్ల వర్షం కురిసింది. ఆదిలాబాద్ లో నిన్న అత్యధికంగా 40.8 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రత నమోదైంది.